2. కుంటి గ్రుడ్డి కుష్ఠ రోగులెందరో – కంఠమెత్తి ఘోషించుచు నుండ – ఇంటగుడిచి సుఖియించుట న్యాయమ = వంటబట్టదది స్వార్థ పరత్వము ॥కఱుణా॥

3. పండువంటి కాపురంబు మనది – దండిప్రభుడు దయచేసెను మనకది – బందు లోడలౌ ఓడలు బండ్లౌ = ముండ్ల కిరీటము ముందు బెట్టుకొని ॥కఱుణా॥

4. మనుజులందు గలవు రెండు తెగలు – వినుము పుచ్చుకొనెడువారి దొక తెగ – మనసు దీర నిచ్చువారిదొక తెగ = గనుమ మనస నీవెందుగలవౌ యిక ॥కఱుణా॥

5. కఱుణ రసము మాకుప్రభువా – కలుగను కృప నిమ్మా యెపుడు – అరమర లేకను అన్ని సమయముల = నందర ప్రేమను జూడగ నడుపుమ ॥కఱుణా॥

–జొన్నకూటి దానియేలు

## 467 *Sowing in the morning*

1. రేపు మాపు గూడరమ్య మైన గింజల్
ప్రీతితోను జల్లి వేచియుందము
కాపుతోడ నుండి దాపు నుండు
పంట
ఏపు మీరఁ పంటఁకోసి కొందము
॥పంట పండగన్ కోసికొందము
కంట నీరు పోవఁ కోసికొందము ॥

2. సందియంబు లేల స్వామి సేవ
యందు
వందనంబు తోడ విత్తుచుందము
కొందలంబు లేక కష్టవృత్తి చేసి
యందరంబు చేరి యానందింతము

3. ప్రేమ విత్తనంబుల్ క్షేమయంకు
రంబుల్
ప్రీతిన్ కాల మెల్ల ప్రాంతమం
తటన్
సేమ మొప్ప నాటినాయకుండు
రాఁగన్
నిండు పంటఁ కోసం గూర్చుకొం
దము.

– కె. షా

అను : ఆల్‌ఫ్రెడ్ త్యాగరాజు పామర్



## 468 *Rescue the perishing, care for the dying*

1. పాపము వలనఁ చెడినవానిఁ
ప్రేమతో వెతకి రక్షించుఁడు
తప్పినవానిని ద్రోహిని మీరు
యేసుని యొద్దకు రమ్మనుఁడు.

॥పడినవారికిఁ జూపుఁడు త్రోవ
యేసు పాపాత్ములన్ రక్షిం
చును॥

2. నీతిని కోరక యల్లాడువాని
యేసు రక్షించుటకై కాచును
ప్రేమతో వారినిఁ బిలుచుకొండి
యేసును నమ్మిన రక్షించును.

3. పాపవిషంబు మనస్సున దాగి
గుణము పూర్తిగఁ జెఱిపినన్
యేసుని ప్రేమ యనుకిరణంబు
దాని గుదుర్చును పూర్ణముగా.

4. చెడినవారిని రక్షింపఁ బొండి
యేసుఁడు శక్తిని మీ కీయఁగా
మోక్ష మార్గంబునడిపించుండి
వారిని రక్షింప యేసు వచ్చెన్

–ఫ్రాన్సెస్ జేన్‌వేన్ ఆల్‌స్టీన్

అను : జేకబ్ చేంబర్లేన్

## 469 *To the work ! To the work ! !*

1. జాగ్రత జాగ్రత
యేసుఁ డిట్లు పిల్చున్
నేఁడు పో పనిచేయి
నాదు వనములో
ఆయనే ముందు వె
ళ్లి మా త్రోవ చూపున్
కాగ జాగ్రతతో
పని చేయుదుము.
॥ పని చేయి, పని చేయి
కోరుచు కాచుచు
నూయేసు వచ్చు మట్టుకు ॥

2. జాగ్రత జాగ్రత
నీతి నాశించెడు
వారి నందరిని
తృప్తిపర్చెదము
యేసు సిలువ నె
త్తి మాధ్వజముగ
రక్షణ యుచితం
బని చాటింతుము.